


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
డిసెంబరు 9, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-



## నేటి నుంచే మహిళలకు ఉచిత ప్రయాణం

- అమల్లోకి వచ్చిన ఫస్ట్ గ్యారంటీ
- ఆరు గ్యారంటీల అమలుపై స్పీడ్ పెంచిన రేవంత్ ప్రభుత్వం
- 6 గ్యారంటీల అమలుపై నిన్న క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.
- నేడు అసెంబ్లీ వాయిదా తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం విదితమే.
- రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఫ్రీగా జీరో అమౌంట్ టికెట్‌తో ప్రయాణించవచ్చు
- ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది
- ప్రస్తుతం రోజుకు 40 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తారని వెల్లడి

హైదరాబాద్

ఆరు గ్యారంటీల అమలుపై రేవంత్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. 6 గ్యారంటీల అమలుపై నిన్న క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. రేపు అసెంబ్లీ వాయిదా తర్వాత అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# జనాలతో ప్రజాభవన్ కళకళ..



- సమస్యలతో రేవంత్ చెంతకు..
- ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించిన సీఎం రేవంత్
- వినతిపత్రాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు
- ప్రజా భవన్ లో వారానికోసారి ప్రజా దర్బార్ నిర్వహించే అవకాశం
- ప్రతి శుక్రవారం ప్రజలకోసం ప్రజా భవన్ తెరిచే ఉంటుంది.
- సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వారి అర్జీలను స్వీకరిస్తారని సమాచారం

హైదరాబాద్, డిసెంబర్ 8

అనుకున్నట్లుగానే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వీకారం చేసిన మరుసటి రోజే.. ప్రజాదర్బార్‌ను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని జ్యోతిబాఫూలే ప్రజాభవన్ వద్దకు వచ్చిన ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు ముఖ్యమంత్రి. క్యూలైన్లలో ఉన్న ప్రజల నుంచి వినతిపత్రాలను తీసుకున్న సీఎం పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజా భవన్ తొలిరోజు జనాలతో కళకళలాడింది. సీఎం రేవంత్ రెడ్డికి తమ కష్టాలు చెప్పుకోడానికి ఉదయాన్నే ప్రజలు ప్రజా భవన్ ముందు క్యూ కట్టారు. అక్కడ పోలీసులు తోపులాట జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. ప్రజా భవన్ లో మీకోసం గేట్లు తెరుచుకుని ఉంటాయి వచ్చేయండి అంటూ రేవంత్ రెడ్డి పిలుపునివ్వడంతో ఈరోజు ప్రజలు తమ అర్జీలు తీసుకుని ప్రజా భవన్ కి వచ్చారు. ప్రజా దర్బార్ లో వారు సీఎంకు తమ అర్జీలు ఇవ్వబోతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అధికారికంగా ప్రకటించినా.. రేవంత్ రెడ్డి ఎక్కడికక్కడ ప్రత్యేక హామీలతో ఆకట్టుకున్నారు. దివ్యాంగురాలు రజినికి తొలి ఉద్యోగం ఇస్తానన్నారు, ఆ మాట నిలబెట్టుకున్నారు. ఇక ప్రగతి భవన్ ని ప్రజా భవన్ గా మారుస్తానని ఎన్నికలకు ముందే ఆయన ప్రకటించారు. ఆ మాట ప్రకారమే సీఎంగా ప్రమాణ



## ఫామ్ హౌస్‌లో కాలుజారి పడ్డ కేసీఆర్

- కేసీఆర్‌కు రెండు చోట్ల విరిగిన తుంటి ఎముక..
- హుటాహుటిన యశోదా ఆసుపత్రికి తరలింపు
- కోలుకోవడానికి 6 నుంచి 8 వారాల సమయం పట్టే అవకాశం
- యశోద ఆసుపత్రిలో మాజీ సీఎం కేసీఆర్‌కు సర్జరీ
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అనూహ్య ఘటన



బీజేపీ ప్రజాస్వామ్యాన్ని

## చంపేసింది

- ఆమె గెలిచి వస్తుంది
- బీజేపీ తమ పార్టీ ఎంపీపై వ్యవహరించిన తీరు చాలా అన్యాయం
- మహువా మెయిత్రా మళ్లీ గెలిచి వస్తుంది
- ఎన్నికల్లో తనకు ప్రజలు న్యాయం చేస్తారు
- టీఎంసీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

# బీజేపీలో భారీ ప్రక్షాళన?



- తెలంగాణ కమల దళపతిగా కిషన్ రెడ్డి తప్పుకోనున్నారా ?
- తెలంగాణ కమల బృందంలో మార్పులుంటాయా?
- కొత్తగా పార్టీ హైకమాండ్ ఎవరికి ఛాన్స్ ఇస్తుంది ?
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రయోగాలకు ధైర్యం చేస్తారా?
- కిషన్ రెడ్డి నేతృత్వంలోనే ఎన్నికలు కొనసాగనిస్తారా?

హైదరాబాద్

బీజేపీ హైకమాండ్ తెలంగాణ కాషాయ పార్టీని ప్రక్షాళన చేయాలని భావిస్తోందా? ఇప్పుడు రాష్ట్ర బీజేపీలో చర్చనీయాంశంగా మారిన అంశం. కమలం పార్టీ రాష్ట్ర సారథిగా ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నియమించారు. బీజేపీ హైకమాండ్ ఒత్తిడితో పార్టీ పగ్గాలు చేపట్టిన కిషన్ రెడ్డి శక్తి మేర కష్టపడ్డారు. ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. అనూహ్యంగా ఓటు శాతాన్ని పెంచుకుంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇతరులకు ఇవ్వాలని



# టీడీపీకి ఈ దుస్థితి ఏమిటో?

- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ..
- కాంగ్రెస్‌కు అధికారం... టీడీపీ జెండాలతో హడావుడి
- కాంగ్రెస్‌కు అధికారికంగా మద్దతు ఇవ్వనప్పటికీ కొందరు టీడీపీ కార్యకర్తలు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తారా? లేక ఆయన పని మానుకుని పొరుగు రాష్ట్రం ఏపీలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు కోసం పనిచేస్తారా? రేవంత్ ఏమి చేస్తారో కాని, టీడీపీ కార్యకర్తలు కొందరు చేసిన హడావుడి చూస్తుంటే రేవంత్ ఇంకా టీడీపీలోనే ఉన్నారను కుంటున్నారేమో అన్న సందేహం వస్తుంది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ జెండాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ పంచలో కనిపించిన తీరు ఆ పార్టీ దుస్థితిని తెలియచేస్తుంది. కాంగ్రెస్‌కు అధికారికంగా మద్దతు ఇవ్వనప్పటికీ కొందరు టీడీపీ కార్యకర్తలు,నేతలు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొన్న సభలలో టీడీపీ జెండాలు పట్టుకుని తిరిగారు. తాము అధికారంలోకి వచ్చామని కాంగ్రెస్ వారు సంబరాలు చేసుకుంటుంటే వారికన్నా ఎక్కువగా టీడీపీ జెండాలతో వీరు హడావుడి చేయడం.. ఇదంతా చూసేవారికి విడ్డూరం అనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు అనుసరించే



## బాస్‌తో నాన్న.. టీచర్-పేరెంట్ మీటింగ్!

- బాస్ అయిన ప్రధాని మోదీ.. తండ్రితో కలిసి జరిగిన సమావేశాన్ని ఆమె టీచర్-పేరెంట్ మీటింగ్‌తో పోల్చుతు..
- ఇలాంటి సమయంలో వారు పరస్పరం తన గురించి ఫిర్యాదులు చేసుకోకుండా ఉండాలని దేవుని పార్థిస్తున్నానని..
- స్మృతి ఇరానీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్



## ఎమ్మెల్యేగా ఎన్నికైన కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి మండల కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్ భువనగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు



## ఎమ్మెల్యే బండారి సన్మానించిన మహేష్ నగర్ కాలనీ ప్రతినిధులు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్08:ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డినీ ఏఎస్ రావు నగర్ డివిజన్ మహేష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకట హరి,కోశాధికారి చంద్రారెడ్డి,ఉపాధ్యక్షులు సురేందర్,జాయింట్ సెక్రెటరీ,మహిపాల్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగరావు,సభ్యులు ఆనందు,వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.కాలనీ సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.



## తెలంగాణ సెక్రటేరియట్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ సెక్రటేరియట్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ ఐపీఎస్

## మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలి జగిత్యాల డిఎం ఆర్టీసీసిబ్బంది మహిళలకుసహకరించగలరు

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 8:టిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో కండక్టర్లకు డ్రైవర్లకు విన్నవించునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణికులకు ప్రవేశపెట్టిన నూతన పథకం నుండి నూతనంగా పనిచేస్తున్న ప్రవేశపెట్టిన టిఎస్ఆర్టిసి బస్సులో మహిళల కు ఉచిత ప్రయాణం కల్పించబడుతుంది పల్లె వెలుగు మరియు ఎక్స్ప్రెస్ బస్సులలో మాత్రమే ఈ సౌకర్యం కలదు కాను ప్రతి ఒక్కరూ ప్రతి స్టాప్ లో మహిళల ను ఎక్కించుకోవాలని ఎవరిని వదిలివేయరాదని ప్రతి బస్టాప్ లో ఎంతమంది మహిళలు ఎక్కారని మరియు %బా.=% లో మెన్షన్ చేయవలెను ప్రతి బస్ స్టేషన్లలో కంట్రోల్లర్ ల వద్ద మహిళా ప్రయాణికుల సంఖ్యను చార్టో రాయలని ప్రతి ఒక్క మహిళ లు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించాలని ఆధార్ కార్డు తప్పనిసరిగా చెక్ చేయవలెను తెలంగాణ రాష్ట్ర ఆధార్ కార్డు ఉండవలెను. ఉచితం కదా అని ఎట్టి పరిస్థితుల్లో మహిళా ప్రయాణికులను బస్సు ఆపకుండా వెళ్ళరాదు వీలైనంతవరకు మహిళా ప్రయాణికుల నుంచి ఎలాంటి కంప్లైంట్ రాకుండా డ్యూటీలు చేయలని మహిళలకు సహకరించాలని జగిత్యాల డిఎం తెలిపారు



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని దర్శించండి: షాలిని శేఖర్ గౌడ్

శంకర్‌పల్లి: డిసెంబర్ 08: (వార్త మిర్రర్ న్యూస్) శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త శాలిని శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం వారు స్వామివారికి ఆలయ పూజారులు సాయి శివ, ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు వారు స్వీకరించారు. శాలిని శేఖర్ గౌడ్ మాట్లాడుతూ 11వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం ఎంతో మహిమ కలిగినదని కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్.. శాలిని శేఖర్ గౌడ్ లకు స్వామి వారి చిత్రపటం బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివ ఉన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 8యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు తెలంగాణ ప్రజలు జన్మజన్మలకు రుణపడి ఉంటారని అన్నారు, అదే కాకుండా తెలంగాణ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాలు మధ్యతరగతి కుటుంబాల వారి కోసం ఆరు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా 2 పథకాలను అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు వర్తింపజేయడం చాలా అద్భుతం అని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు,కో ఆప్షన్ నెంబర్ రసూల్,మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 8స్వచ్ఛ భారత్ లో భాగంగా %జూ%డిసెంబర్ 5 నుండి 25 వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహించడం జరుగుతుందిదీనిలో భాగంగా ఈరోజు గణేష్ యువజన సంఘం లోని 30 మంది యువ వాలంటీర్లు టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ క్యాంపియన్ భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరనైనది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 8పలు వివహావేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్ షాదనగర్ ఏ వి కన్వెన్షన్ హాల్ లో కిషన్ నగర్ వాస్తవ్యులు కట్ట వెంకటేష్ గౌడ్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు తలకొండపల్లి మండల కేంద్రంలో చలిచీమల మల్లేష్ తమ్ముడు మహేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ గౌడ్,మల్లేష్, నుకం శేఖర్,బాలకుమార్ గౌడ్,శ్రీను,యాదయ్య తదితరులు పాల్గొన్నారు




## స్ట్రీమ్‌లైన్డ్ ఉమ్రా అనుభవం కోసం విప్లవాత్మక సేవలను ఆవిష్కరించిన నుసుక్ యొక్క మొదటి భారతీయ రోడ్‌షో

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8.... సమీకృత ప్రభుత్వ వేదిక "నుసుక్" రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన మొదటి రోడ్‌షో ముగిసింది.దీనికి హజ్ మరియు ఉమ్రా మంత్రి డాక్టర్ తౌఫిగ్ అల్ రబియా అధ్యక్షత వహించారు.ఇందులో ఉమ్రా భాగస్వాములు, ట్రావెల్ ఏజెంట్లు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ రోడ్‌షో వివిధ సవాళ్లను పరిష్కరించడానికి అధికారులతో కలిసి పని చేయటంపై దృష్టి సారించింది. అదనంగా, రోడ్‌షో ఆకర్షణీయమైన వాణిజ్య అవకాశాలను అన్వేషించింది. రోడ్‌షో ఎగ్జిబిషన్‌లో సౌదీ సర్వీస్ ప్రొవైడర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఇందులో వసతి, రవాణా సంస్థలు, టూర్ ఆపరేటర్లు మరియు ఇతర సంబంధిత సంస్థలు ఉన్నాయి. భారతదేశం, సౌదీ అరేబియా నుండి 1000 మంది ప్రైవేట్ రంగ ప్రతినిధులను ఆకర్షిస్తూ, ఈ కార్యక్రమం నుసుక్ యొక్క విస్తృతమైన సేవలతో భారతీయ భాగస్వాములను పరిచయం చేయడానికి ఉపయోగపడింది. నుసుక్ మేనేజింగ్ డైరెక్టర్, సౌదీ టూరిజం అథారిటీ యొక్క సీఈఓ ఫహద్ హమిదాద్దీన్ మాట్లాడుతూ " ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన మార్కెట్లలో భారతదేశం ఒకటి మరియు దాదాపు 200 మిలియన్ల ముస్లింల ఇక్కడ వున్నారు. సౌదీ యొక్క అతిపెద్ద టూరిజం సోర్స్ మార్కెట్‌గా భారతదేశం మారుతుందని అంచనా వేయబడింది, 2030 నాటికి 7.5 మిలియన్లకు పైగా భారతీయ సందర్శకులు మా దేశాన్ని సందర్శిస్తారని అంచనా. భారతీయ సందర్శకుల కోసం మొత్తం ఉమ్రా ప్రయాణానికి తగినట్లుగా మేము ప్రత్యేక నుభవాలను సృష్టిస్తున్నామని నిర్ధారించుకోవడానికి, కీలకమైన భారతీయ వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఎదురుచూస్తున్నాము..." అని అన్నారు. నుసుక్ ప్రెసిడెంట్ – ఏపీ ఏసీ మార్కెట్స్, అల్హసన్ అల్దబ్బాగ్ మాట్లాడుతూ "నుసుక్‌తో, భారతీయ ప్రయాణికులకు, ముఖ్యంగా పెరుగుతున్న ఉమ్రా సందర్శకులకు సౌలభ్యం గణనీయంగా పెంచాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్లాట్‌ఫారమ్ సౌదీకి వారి ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని ఇది వేగవంతమైన సందర్శకుల వీసా ప్రక్రియతో ప్రారంభమవుతుందిని చెప్పరు.ఇప్పుడు 24 గంటలలోపు జారీ చేయడానికి క్రమబద్ధీకరించబడిందని, ఉమ్రా వీసా వ్యవధిని 90 రోజులకు పొడిగించామని పేర్కొన్నారు. భారతీయ ప్రయాణికులు 96 గంటల స్టాప్‌ఓవర్ వీసా నుండి ప్రయోజనం పొందవచ్చు" అని అన్నారు.

## మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలి



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 8.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రేపు "మహాలక్ష్మి పథకం"ను గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎక్స్ప్రెస్ మరియు ఆర్డినరీ బస్సులలో ఉచిత ప్రయాణం ను లాంఛనంగా మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ప్రారంభిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల తర్వాత తెలంగాణ రాష్ట్రం మొత్తం లో మహిళలకు మరియు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఆధార్ కార్డు మరియు ఓటర్ కార్డు మరియు ప్రభుత్వ ఆధారిత గుర్తింపు కార్డును ఏదైనా చూపించి ప్రయాణించవచ్చును. కావున ఇట్టి అవకాశాన్ని కోరుట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత మహిళా మణులు వినియోగించుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురి గారు కోరడం జరిగింది.



## ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు చేస్తాం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చింతించకండి రాయికల్ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ మాట్లాడుతుఎమ్మెల్యే సంజయ్ కుమార్ చింతించకండి, రంది పడకండి కాంగ్రెస్ పార్టీ అధికారం స్వీకరించే సమయంలోనే కంగారు పడి ప్రెస్ మీట్ పెట్టడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు పైల్ పై సంతకం చేశారని, త్వరలోనే అన్ని పథకాల అమలు అవుతాయని అన్నారు బస్సు ఉచితం గురించి మాట్లాడిన తమరు మండలంలోని తొమ్మిది సంవత్సరాలుగా బస్సులు రాని అనేక గ్రామాలు ఉన్నాయని మర్చిపోయారా?, ప్రజలు మీకు విన్నపించుకున్న మీరు పట్టించుకోలేదు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఎద్దేవా చేస్తూ అరు గ్యారెంటీలపై ప్రమాణం చేసి పేపర్ రాసిచ్చినారు అంటూ తొందర పాటు వ్యాఖ్యలు తగవని ముఖ్యంగా తమరు రైతుల గురించి మాట్లాడినారు క్వింటాలు వరి ధాన్యం పై పది కిలోలకు పైగా ధాన్యం కోత పెట్టింది మీరు, ప్రభుత్వం కాదా?మీరు రైతుల ధాన్యం కొనకుండా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు మర్చిపోయారా , రైతుబంధు నిలిపి వేశారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇస్తాం కానీ ప్రచారానికి వాడకండి అని ఎన్నికల కమిషన్ స్పష్టంగా చెప్పిన మీ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు రైతుబంధు పై ప్రచారం చేయడంతో ఆగిపోయింది దానికి కారణం మీ పార్టీ,మీరే కదా,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పా మీ హాయంలో రాయికల్ మండలంలో అతి తక్కువ ఇండ్లు మంజూరు అయ్యాయి అని పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ అరవై మూడు ఇండ్లకు ముగ్గులు పోసి గోడలు కట్టి వదిలెయ్యడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నా పూర్తి చెయ్యడం లేదు కానీ గొప్పలుచెప్పుకుంటున్నారు. రాయికల్ చరిత్రలో అనేక దశలుగా గ్రామ గ్రామాన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ,కాలంలో అత్యధిక ఇండ్లు కట్టించాం అని గతంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హాయంలో కూడ బీసీ కాలనీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చిన ఘనత మా పార్టీదేఅనితమరి బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు,గృహలక్ష్మి, ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని గుర్తుంచుకోవాలని అన్నారు. మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం పూర్తిగా కొలువు తీరక ముందే ఇష్టరీతిగా వ్యాఖ్యలు చేయడం హుందాతనం కాదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గుర్తుంచుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి ప్రమాణం చేసిన అరు గ్యారెంటీ లు వారి స్వంత పథకాల మీద కావు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని వాటిలో ఖచ్చితం ప్రతిదీ అమలు జరుగుతుందని అన్నారు. తమరు తొమ్మిది సంవత్సరాలలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలనీ హితువు పలికారు. మండల కేంద్రంలో రాత్రి అయిందంటే బస్సు సౌకర్యం లేదని దాంతోపాటు డిగ్రీ కళాశాల ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి గుంజుకున్నారని, అగ్నిమాపక కేంద్రం తదితర సమస్యలున్న తమరు ఎలాంటి సమస్య తీర్చలేదని , అక్కడక్కడ ఇటీవల సోషల్ మీడియాలో చూస్తున్నా అసెంబ్లీలో నిద్రపోయిన చరిత్ర ఎమ్మెల్యే మీరు ప్రజల గురించి ప్రశ్నించే చేసే సమయంలో నిద్రపోయినమీరు కూడ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వం కొలువు తీరుతున్న సమయంలో తొందరపాటు తగదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి దివాకర్, కోయ్యడి మహిపాల్,గుర్రం మహేందర్, రవీందర్ రెడ్డి బాపురపు నర్సయ్య,మామిడి పెల్లి రమేష్,కోడిపెల్లి ఆంజనేయులు, కడకుంట్ల నర్సయ్య,సతీష్,సాగర్ ,ఖలీల్, లక్ష్మి నారాయణ,అశోక్,కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ సాధనకై 19న చలో ఢిల్లీ మోడీ ప్రభుత్వం పై మాదిగల తిరుగుబాటు ఉస్మానియా యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి ముఖ్య కార్యకర్త లసమావేశంలో....వంగపల్లి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8... ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈనెల 19న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించి బిజెపి మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా మాదిగలంతా సిద్ధపడాలని బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని టెక్నాలజీ ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ...వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట తప్పిన బిజెపి పార్టీకి మోడీ ప్రభుత్వం కమిటీల పేరుతో ఎస్సీ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. గత నెల హైదరాబాద్ లో జరిగిన బహిరంగ సభలో స్వయంగా మోడీ వర్గీకరణ విషయంలో స్పష్టత ఇవ్వకుండా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని దాటవేస్తున్నారని వంగపల్లి దుయ్యబట్టారు. గతంలో లోకూర్ కమిషన్, రామచంద్ర కమిషన్, ఉషా మేహరా కమిషన్ స్పష్టంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై నివేదిక ఇచ్చినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా బిజెపి పార్టీ కావాలని మాదిగలను మోసం చేస్తుందని వంగపల్లి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మొండిచేయ ఎదురైందని వంగపల్లి అన్నారు. ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు కచ్చితంగా మంత్రివర్గ విస్తరణలో స్థానం ఇవ్వాలని వంగపల్లి సూచించారు. ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల వాంఛను సాధించడం కై ఈనెల 19న ఢిల్లీలోని జంతర్ మంతర్ లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అందుకోసం లక్షలాదిగా మాదిగలు ఢిల్లీకి తరలివచ్చి బిజెపి పార్టీకి మాదిగల సత్తా ఏంటో చూపించాలని వంగపల్లి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మీసాల మల్లేష్, చిలకమర్ గణేష్, బంగారు శీను, బల్గర్ హుస్సేన్ యాదగిరి, మోహన్, పందుల సంజీవ, దప్పు శివరాజ్ శాప కృష్ణ ,వేణు గోపాల్, కొల్లూరి వెంకట్, వరిగడ్డి చందు, జన్నారపు జీవన్, ధర్మారాపూ శ్రీకాంత్, ఎల్ నాగరాజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ ను ప్రతి మండలకేంద్రములో నిర్వహించాలి

### భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కొత్త రామచంద్రు



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 8ప్రజల యొక్క సమస్యలను తీర్చడానికి నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ ను ప్రతి మండలంలోగాని, పల్లెలలోగాని పెట్టినట్లయితే వాటిని పరిష్కరించడానికి సులువుగా ఉంటుందని భారతీయ జనతా పార్టీ నాయకులు కొత్త రామచంద్రు అన్నారు, అదేవిధంగా సచివాలయంలో ప్రజా దర్బార్ ను నిర్వహించడం వల్ల భారీ జన సందోహం ఏర్పడి తోక్కిసలాట ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు,ప్రజా దర్బార్ ను మండల కేంద్రంలో ఏర్పాటు చేసి అన్ని శాఖల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు, సమాజంలో ఏర్పడినటువంటి సమస్యలలో ప్రధానంగా విద్యారంగంలో ఏర్పడిన సమస్యలు, వైద్యరంగంలో ఏర్పడిన సమస్యలు,భూ రెవెన్యూ పరమైన సమస్యలు వంటివి త్వరితగతిన ప్రజా దర్బార్ లో అధికారులను నియమించటం వలన ప్రజల యొక్క సమస్యలను తొందరగా పరిష్కరించవచ్చునని ఆయన అన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో పట్నంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

### ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ గురునాయుడు




వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 8 ఇబ్రహీంపట్నానికి హైదరాబాద్ నుంచి ప్రతినిత్యం ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన వందలాది బస్సులు, అలాగే ద్విచక్ర వాహనాలపై వేలాదిమంది విద్యార్థులు, ఉద్యోగాల నిమిత్తం అధికారులు వీటికి తోడు ప్రైవేటు వాహనాల రాకపోకలతో ఇబ్రహీంపట్నం రహదారి నిత్యం బిజీబిజీగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూళ్లు కాలేజీలు అప్పుడే వదులుతుంటారు. కళాశాలల బస్సులు వెళ్లే సమయంలో పెద్దఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ గురునాయుడు అన్నారు. గురునానక్ కాలేజీ నుండి మొదలుకొని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా, శేరిగూడ, మంగళ్ పల్లి, బొంగులూరు, తుర్కయంజాల్ వరకు ఇబ్రహీంపట్నం పోలీస్ ట్రాఫిక్ స్టేషన్ ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్య వీడిపోయిందని ట్రాఫిక్ సిఐ తెలిపారు. ఇబ్రహీంపట్నంలో సాగర్ రహదారికి ఇరువైపులా రోడ్డుపైనే ద్విచక్ర వాహనాల అక్రమ పార్కింగ్, ఆటోవాలాల తో పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలన్నింటినీ పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ పోలీసులు చెక్ పెట్టేస్తున్నారు. ప్రతినిత్యం వాహనాల చెకింగ్, ట్రాఫిక్ జామ్, నెంబర్ ప్లేట్ లేని అక్రమ వాహనాలతో పాటు నిబంధనలకు విరుద్దంగా తిరుగుతున్న వాహనాల సంఖ్య కూడా భారీగా కట్టడి చేస్తున్నారని, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలకు సరైన పత్రాలు చూపించకుండా అక్రమంగా తిరుగుతున్న వారిని ట్రాఫిక్ సిబ్బంది పరిశీలించి చలానా విధిస్తున్నారని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నంలో సకాలంలో వ్యాపారస్తులు, స్కూల్,కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఇతర వృత్తులు నిర్వహిస్తున్న వారు సకాలంలో తమ గమ్యాన్ని చేరగలుగుతున్నారని ట్రాఫిక్ సిఐ గురునాయుడు పేర్కొన్నారు.



## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన

మిర్యాలగూడ, డిసెంబర్ 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక హౌజింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో శుక్రవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ పేరుతో శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమంలో ఐదో తరగతి లోపు బాల బాలికలు వివిధ రకాల నమూనాలతో ప్రదర్శన ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ విషయాల పట్ల ఎంతో వ్యయ ప్రయాసల తో తయారు చేసిన వివిధ నమూనాలను తిలకించి విద్యార్థుల అద్భుత పని తీరును వారిని ప్రోత్సాహించిన ఉపాధ్యాయులను అభినందించారు. విజ్ఞానదాయక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పిల్లలు శాస్త్ర, సాంఘిక, గణిత, ప్రకృతి, ఇతర సాంకేతిక విషయాల పట్ల ఆకట్టుకునే రీతిలో రూపాలను తయారు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ట్రాస్మా జిల్లా కార్యదర్శి గాదె రవీందర్రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసినందుకు అందరిని అభినందించారు. స్థానిక ఆదిత్య హైస్కూల్ కరెస్పాండెంట్ మారుతి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల బోధన ఉపకరణాలతో పిల్లలు ప్రదర్శించిన ప్రదర్శనలను చూసి పిల్లల తెలివితేటలను మెచ్చుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ జిన్సీ జయరాజన్, భోధన సిబ్బంది వినీష్ కుమార్, మధు నాయర్, శంకర్ బాబు, రమేష్ కుమార్, వినోద్, చంద్రన్, పద్మ, పద్మావతి, జ్యోతి, సరిత, మమత, సిబ్బంది, నాగునాయక్, పిల్లల తల్లి దండ్రులు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పోయిన మూడు మొబైల్ ఫోన్లు రికవరీ

### పట్నం పోలీసుల సేవలు అమోఘం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 8 సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీసులు కేవలం బాధితులు ఫిర్యాదు చేసిన కొన్ని రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్ లు తిరిగి రాబట్టారు. రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన నూతన సీ ఈ ఐ ఆర్ యాప్ మొబైల్ ఫోన్ రికవరీ కి ఎంతగానో ఉపయోగపడింది. ఇబ్రహీంపట్నం కి చెందిన మల్లేశ్ , ముభిన్ సంబందించిన మొబైల్ ఫోన్ లునరసింహ్మా, శివన్నగుడ, మర్రిగుడ సంబంధించిన వారు ఫోన్ లు పోగొట్టుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీ ఈ ఐ ఆర్ యాప్ ను వినియోగించి ఐ ఎం ఈ ఐ నెంబర్ ఆధారంగా వారి మొబైల్స్ రికవరీ చేసారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ చోరీకి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. వీలైనంతవరకు మొబైల్ ఫోను రికవరీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముగ్గురు వ్యక్తులు పడి పోయిన మొబైల్ ఫోన్ రికవరీలో అడ్మిన్ ఎస్ ఐ. మారయ్య, హేడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, హెడ్ కానస్టేబుల్ తిరుపతయ్య, రిసెప్షన్ కానిస్టేబుల్ లు కవిత, బాబురావు, క్రైమ్ స్టాఫ్ నగేష్ ఎంతో కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్లు రికవరీలో ఇబ్రహీంపట్నం పోలీసులు చేసిన కృషి అభినందనీయమని పట్నం ప్రజలు ఎంతగానో కొనియాడుతున్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఘనంగా సత్కారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8జగిత్యాల ఎమ్మెల్యే గా రెండవ సారి గెలిచిన తర్వాత మొదటి సారిగా రాయికల్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి పుష్ప గుచ్చము అందజేసి, శాలువా తో సత్కరించిన మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, ఏ ఎం సి ఛైర్మెన్ రాణి సాయికుమార్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కమిషనర్ సంతోష్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు.



## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి ఆరుట్ల కాంగ్రెస్ నాయకులు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 8మంచాల మండలం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి బారి మెజార్టీ తో గెలవటంతో ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా అధ్వర్యంలో ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తొర్రూర్ గ్రామంలోని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంప్ కార్యాలయానికి శుక్రవారం వెళ్లి మల్ రెడ్డి రంగన్నకు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుబై ఎండ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలుపొంది చరిత్ర సృష్టించిన డైనమిక్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారి పాలనలో ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యంలాగా తెలంగాణ రాష్ట్రం అబివృద్ది చెందుతుందన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహింపట్నం నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాడని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలో చేసిన వాగ్దానం ప్రకారం అరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తుందని, ప్రజలను అన్ని విధాలుగా ఆదు కుంటుందన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లుసుంకరి పాండు గౌడ్,అనంగల్ల యాదయ్య,కిషన్ సెల్ మండలం అధ్యక్షుడుకావాలి బుగ్గ రాములు ముదిరాజ్,మారగోని రాజయ్య గౌడ్, ఎంపి టిసి. కావాలి శ్రీనివాస్ ముదిరాజ్,పంబల బుగ్గ రాములు,గుడ్డిమల్ల చెంద్రయ్య ముదిరాజ్,మాదగోని జంగయ్య గౌడ్,కంబాలపల్లి బుగ్గ రాములు,కావాలి శ్రీనివాస్ ముదిరాజ్,మారగోని రాములు గౌడ్,గడ్డం సత్తయ్య గౌడ్, చెరుకు నర్సిహ్మగౌడ్,ముద్ధం శంకరయ్య గౌడ్,మెండు వెంకట్ రెడ్డి, సాతిరి ఎల్లేశ్,మర లక్ష్మణ్,మర సురేష్,చింద%శీ% ఐలయ్య, తాడురి రాజేందర్ రెడ్డి,మారగోని జంగయ్య గౌడ్, వస్పరి కుమార్, సుంకరి జయంత్ గౌడ్, దాసరమోని అశోక్ ముదిరాజ్,రావుల రాఘవ, పంబల శ్రవణ్లాచ్చగారి జాంగా రెడ్డి,కొల్లోజు సత్యం చారి, యండి.అశ్రాప్, అమంచ జగన్,యండి. సజిని,బుడిగల పరమేష్,యండీ. బురన్,గొరిగే శ్రీకాంత్,అమంచ మదు, కోరే శ్రీనివాస్,మారగోని శివ గౌడ్తదితరులు పాల్గొన్నారు.



## ప్రారదర్శక పాలనను కొనసాగిస్తూ గ్రామాల్లో ప్రతిఒక్కరికీ సేవలను అందించాలి : జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

వార్త మిర్రర్:జగిత్యాలజిల్లా ప్రతినిధి :డిసెంబర్ 8:జిల్లా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పై ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత అధికారులతోఈసందర్భంగా మాట్లాడుతూఎంపిడిఓలందరూ గతంలో విధులు నిర్వహించిన మాదిరిగానే ఇక ముందు కూడా నిస్వార్థంగా విధులు నిర్వహించాలని ఆదేశించారుసాధారణ ఎన్నికల్లో విధులు విజయవంతగా నిర్వహించిన ఎంపిడిఓలను అభినందించారుగ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులు అన్ని కూడా సత్వరమే పూర్తి చేయాలని ప్రతి పల్లె పచ్చగా,పల్లె ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా స్వచ్ఛమైన గాలి నీరు అందిస్తూ దానికి అనుగుణంగా ప్రతి మండలాలు గ్రామాల్లో శానిటేషన్ నిరంతరం నిర్వహించి పారిశుద్యా ని పరిరక్షించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు

ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేష్ డిప్యూటీ సీఈఓ రఘువరన్ పలు మండలాల మండల పరిషత్ ఆధికారులు పాల్గొన్నారు



## పల్లె పెద్ద రాములు మృతి బాధాకరం

### లి నసర్లపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు

చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 8చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పల్లె పెద్ద రాములు అనారోగ్యం తో మరణించినందున నివాళు లర్పించి అతని కుటుంబ సభ్యులను ప్రమర్శించిన నసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి రాజు యాదవ్ దహన సంస్కారాలకు రూ.5,000. ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీటీసీ చెట్టుపల్లి కిష్టమ్మ, రాములు, మాజీ వైస్ ఎంపీపీ పల్లా శ్రీనివాస్ రెడ్డి, వార్డు నెంబర్ జల్లెల్ల లచ్చయ్య, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, నల్ల కాశయ్య, నల్ల వెంకటయ్య, నారిమల్ల శంకర్, దార రాములు,బిక్కెని రాణెమ్మ, వలబోతు యాదగిరి,షేక్ ఇమామ్, షేక్ గౌస్, రడంపల్లి బిక్షం, నల్ల రాజు, నల్ల లక్ష్మయ్య,కుక్కముడి శ్రీకాంత్. మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు

### యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క దామోదర్ రెడ్డి



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 8యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క దామోదర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు తెలంగాణ ప్రజలు జన్మజన్మలకు రుణపడి ఉంటారని అన్నారు, అదే కాకుండా తెలంగాణ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాలు మధ్యతరగతి కుటుంబాల వారి కోసం ఆరు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా 2 పథకాలను అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు వర్తింపజేయడం చాలా అద్భుతం అని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ వెంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ పలుసం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ను నేరవేర్చిన తల్లీ మన సోనియమ్మ....డిసెంబర్ 9 తేదీన మండల కేంద్రంలో సోనియమ్మ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరుగుతుంది. కావున మండల ప్రజా ప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, మండల కమిటీ, గ్రామ శాఖ కమిటీలు, యువజన విభాగం నాయకులు, మహిళా కమిటీ, బూత్ కమిటీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అనుబంధ కమిటీలు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.



## కృష్ణా-మూసి నదీ సంగమంలో మాతృమూర్తి అస్థికలు నిమజ్జనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తన మాతృమూర్తి బత్తుల వెంకట్రావమ్మ అస్థికలను శుక్రవారం ఉదయం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామం కృష్ణా మూసి నదీ సంగమంలో నిమజ్జనం చేశారు. గత నెల 28వ తేదీన వృద్ధాప్యంతో దివంగతులు అయినారు. తల్లి అస్థికలను వేద పండితులు పూజలు, ఖర్మకాండలు నిర్వహించిన అనంతరం పడవలో వెళ్లి అస్థికలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.



## ఘనంగా చిలుక మధుసూదన్ రెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 810 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ్మ స్వామి వారిని శుక్రవారం ఉదయం కుటుంబసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి - లాస్య రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయన సన్నిహితులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు మధుసూదన్ రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## రాష్ట్ర హెూంమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన :- కాంగ్రెస్ పార్టీ నాయకులు

అడ్డగూడూరు డిసెంబర్ 8( వార్త మిర్రర్ న్యూస్)నూతనంగా తెలంగాణ రాష్ట్ర హెూంమంత్రిగా ఎన్నికైన ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూరు మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్రేపాటి యుగేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల నిరంజన్ రెడ్డి, పాశం సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బలేంల సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, బాలెంల వంశీ, గొల్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## ఈ నెల 30న ఓయూలో నిరుద్యోగ విజయోత్సవ సభ

### నిరుద్యోగులు విజయవంతం చేయాలి.... నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్ రావ్ నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8... డిసెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభ నిరుద్యోగుల ఆధ్వర్యంలో జరుగుతుందని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్ రావు నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు భీమ్ రావు నాయక్ కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగ విద్యార్థులతో కలిసి ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద గురువారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు ,నిధులు ,నియామకాలు అనే నినాదంతో ఎన్నికలలో గెలిచి గత పది సంవత్సరాలుగా సకాలంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగ వ్యతిరేక పాలను టిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా 250 మందికి పైగా మరణానికి కారణమై ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు అని చెప్పి భర్తీ చేసే క్రమంలో 17 రకాల ఉద్యోగాల టీఎస్పీఎస్సీ వేదికగా అమ్ముకుందని ఆరోపించారు. తెలంగాణ నిరుద్యోగుల ఉసురు తీసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఊడగొట్టడంలో 30 లక్షల నిరుద్యోగులు ఏకమై రాజధాని నుండి ప్రతి పల్లె ,గ్రామం, తండా వరకు కదిలి నిరుద్యోగులకు, ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగడానికి మార్గం సుగమయింది దీనిలో భాగంగా నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన భరోసాను నమ్మకాన్ని గుర్తించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభను ఈ నెల డిసెంబర్ 30న లక్ష మందితో నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్ రావ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిడతనపల్లి విజయ్ ,స్కాలర్ కొర్ర ఈశ్వర్ లాల్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హలావత్ మోహన్ నాయక్, తిరుపతి రెడ్డి,డా.బాలు నాయక్, బాబు నాయక్ ,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



:వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 8ఇబ్రహీంపట్నం నూతన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని గౌరవ ప్రధంగా ఎస్ ఈ సురేష్ చంద్రా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఈఈ శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ ఇంద్రసేనారెడ్డి తదితర అధికారులు మల్ రెడ్డి రంగారెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



### కుంభం కి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబరు 8యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి యూత్ కాంగ్రెస్ తరపున పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, భువనగిరి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సిల్వేర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి ఆర్థిక శాఖ మంత్రి దనసరి సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గార్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు

ములుగు, వార్త మిర్రర్, డిసెంబర్,8 శుక్రవారంరోజున హైదారాబాద్ నందు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, గిరిజన శాఖ మంత్రి దనసరి సీతక్క మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గార్లను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలసిన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో ఎంవి భూపాల్ రెడ్డి,ఆలేరు రురల్ సిఐ సురేందర్ రెడ్డి,యాదగిరిగుట్ట సిఐ రమేశ్,తుర్కపల్లి మండల ఎస్ఐ రాఘవేందర్ గౌడ్,రాజపేట మండల ఎస్ఐ సుధాకర్ రెడ్డి,మోటకొండూరు మండల ఎస్ ఐ తేజం రెడ్డి,అలేరు ఎస్ ఐ వెంకట శ్రీను,గుండాల ఎస్ ఐ యకాన్న,యాదగిరిగుట్ట మండల ఎంపీడీఓ జ్ఞాపప్రకాశ్ రావు,ఎంపీఓ సలీమ్ తదితరులు బీర్ల ఐలయ్యని కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## పి పి ఆర్ గార్డెన్స్ లో మోటకొండూర్ జడ్పీటీసీ కూతురు వివాహనికి హాజరైన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అవుషాపూర్ పిపిఆర్ గార్డెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం జెడ్పిటిసి పల్ల వెంకట్ రెడ్డి కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## మూటకొండుర్ మండల జడ్పీటీసీ కూతురు వివాహ వేడుకలకు హాజరైన డిసిసిబి చైర్మన్,మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండుర్ మండల జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి కూతురు వివాహం మహోత్సవ కార్యక్రమం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అవుషాపూరులో గల పి పి ఆర్ కన్వెనషన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టేస్కాబ్ వైస్ చైర్మన్ మరియు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, సుధాగానీ హరిశంకర్ గౌడ్,మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీధర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.



### ఎనుముల కొండల్ రెడ్డిని కలసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.




## రహదారుల వెంట వ్యర్థాలను వేయరాదు కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ఎల్ ఎన్ రెడ్డి

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 8పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామపంచాయతీలకు ప్రతి ఒక్కరు సహకరించి ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) అన్నారు. శుక్రవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశైల ప్రధాన రహదారి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) పరిశీలించారు. రహదారుల గుండా ఉన్న ప్లాస్టిక్ ను సిబ్బంది సహాయంతో సేకరించారు. ఈ సందర్భంగా రహదారుల గుండా ప్లాస్టిక్ వేయరాదని వ్యర్థాలను రోడ్ల వెంట వేయడం వలన తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వ్యర్థాలను రోడ్ల వెంట వేసిన వారికి గ్రామ పంచాయతీ తరపున జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. జాతీయ రహదారులలో నిర్వహించే పారిశుద్ధ్య నిర్వహణ పనులు గ్రామపంచాయతీలకు పెనుబారంగా మారాయని తెలిపారు. గ్రామంలో అంతర్గత రోడ్ల వెంట ఉన్న వ్యర్థాలను సిబ్బంది సాయంతో తొలగించారు. గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్యదర్శి రాఘవేందర్ వార్డు సభ్యులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



### ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శుక్రవారం రోజు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్.

### నేడు తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ,జెడ్పీటీసీ,పాక్స్ చైర్మన్,వైస్ ఎంపీపీ, సర్పంచులు ,ఎంపీటీసీలు,పాక్స్ డైరెక్టర్లు , ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,బూత్ ఎన్రోలర్ లు, నాయకులు కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్ , బీసీ, ఓబిసి,మైనారిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ , కార్మిక సంఘం, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు కార్యకర్తలు అభిమానులకు స్వాగత సుస్వాగతం నేడు (తేదీ: 09/12/2023 న) తెలంగాణ రాష్ట్ర ప్రదాత తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10:00 గం.ల కు కేక్ కట్ చేసే కార్యక్రమం ఉంటుంది కావునా అందరూ సమయానికి రాగలరు అని కోరుతున్నాము అని మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసారు.

### రెండు రాష్ట్రాలలో రెడ్డి ముఖ్య మంత్రులు





ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : స్వతంత్ర భారతదేశ చరిత్రలో రెండు రాష్ట్రాలలో ఒకేసారి రెడ్డి ముఖ్యమంత్రులు ఉన్న అరుదైన సంఘటన తేదీ:07-12-2023 గురువారం రోజు ఆవిష్కృతం అయ్యింది . ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఉండగా తెలంగాణా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం రోజు ప్రమాణస్వీకారం చేశారు. ఇలాంటి సంఘటనలు ఇంతకు ముందు రెండు సార్లు జరిగాయి. అయితే వాటిలో ఆంధ్రప్రదేశ్ రాష్రం కాగా రెండోది కేంద్ర పాలిత ప్రాంతం పాండిచ్చేరి. 1964-71 లో ఆంధ్రప్రదేశ్ లో కాసు బ్రహ్మానందరెడ్డి మఖ్యమంత్రిగా ఉండగా పాండిచ్చేరి ముఖ్యమంత్రి గా వెంకట సుబ్బారెడ్డి ఉన్నారు. అలాగే ఎ.పిలో 1992-94లో కోట్ల విజయభాస్కరరెడ్డి, 2010-14 మధ్య కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉండగా ఆ రెండు సమయాలలోను పాండిచ్చేరిలో వైద్య లింగం ముఖ్యమంత్రిగా ఉన్నారు. వెంకటసుబ్బారెడ్డి,వైద్యలింగంలు తండ్రి కొడుకులు కావడం విశేషం.మరల గురువారం రోజు తెలంగాణ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆవిష్కృతమైంది.



## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 08 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం నూతన శాసన సభ్యులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన శాసన సభ్యులు బీర్ల ఐలయ్యని యాదగిరి గుట్టలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు(ఎం) మండల ఓబీసీ అధ్యక్షులు,బీర్ల ఫౌండేషన్ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్ .



## ఆటో డ్రైవర్లను పట్టించుకునే ప్రభుత్వం ఏది

### మహిళలకు ఉచిత బస్సు టికెట్ పథకం వల్ల ఆటో నడిపే వాళ్ళ పరిస్థితి ఏంటి

### ఆటో నడుపుకునే కొన్ని లక్షల డ్రైవర్ల పరిస్థితి ఏంటి

### కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడంలో ఆటో డ్రైవర్ల పాత్ర కూడా ఉందని గమనించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఆటో డ్రైవర్లకు సరైన న్యాయం చేయండి

ఆటో డ్రైవర్ల ఆవేదన.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 08(వార్త మిర్రర్): పినపాక మండలం జానంపేట ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు గుదికొండ రామకృష్ణ మాట్లాడుతూ మా ఆటో డ్రైవర్లను పోయిన ప్రభుత్వం పట్టించుకోలేదు, ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా మా ఆటో డ్రైవర్లను పట్టించుకునేలా లేదు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మాలాంటి ఆటో నడుపుకునే మా పరిస్థితి ఏమైపోతుంది. దీనివల్ల కొన్ని లక్షల ఆటో డ్రైవర్ల పరిస్థితి అతలా కుతలం అయిపోతుంది. ఆటోని నమ్ముకొని ఎంతోమంది జీవితాన్ని కొనసాగిస్తూ బ్రతుకుతున్నాం. మీరు ప్రవేశపెట్టే మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల మా అందరి జీవితాలు ఆగిపోతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడంలో మా ఆటో డ్రైవర్ల పాత్ర ఉందని గమనించగలరు. ఈ విషయంలో తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం గురించి ప్రత్యేకంగా దృష్టి సారించాలని, మా ఆటో డ్రైవర్ల అందరి తరపున కోరుకుంటున్నాము. ఆటోని నమ్ముకొని నడుపుకొనే వారి విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన చర్య తీసుకోవాలని ఆటో డ్రైవర్లందరం కోరుకుంటున్నాము.



## తుంగతుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిచిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ మండల నాయకులు

అడ్డగూడూరు డిసెంబర్ 8( వార్త మిర్రర్ న్యూస్)తుంగతుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన మందుల సామేలు అన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూర్ మండల అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాలుగొన్నారు




## మా గ్రామంలో ఇథనాయిల్ ప్యాక్టరీ వద్దు

### ప్రజాభిప్రాయ సేకరణకై గ్రామానికి వచ్చిన జిల్లా పంచాయితీ అధికారి,పొల్యూషన్ బోర్డు అధికారులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామశివారులో 16 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్ వేస్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు.ఈ నేపథ్యంలో గత కొద్ది రోజులుగా గుగ్గిళ్ళ గ్రామపంచాయతీ ముందు ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గుగ్గిళ్ళ గ్రామంలో జరిగే ఈయొక్క ధర్నా శిబిరానికి జిల్లా పంచాయతీ అధికారి వీరబ్రహ్మయ్య,పొల్యూషన్ బోర్డ్ అధికారులు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామానికి చేరుకోగా వారిని గ్రామస్తులు నిలదీశారు.గ్రామంలో గ్రామప్రజలు అభిప్రాయాలు తెలుసుకోకుండ తీర్మానం పెట్టకుండా నో అబ్జెక్షన్ లెటర్ ఎలా ఇచ్చారని గ్రామస్తులు ప్రశ్నించారు.కంపెనీ పనులు ప్రారంభించడంపై గ్రామస్తులు ఆగ్రహం వక్తం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ కంపెనీ పనులను ఆపాలని కంపెనీ నిర్మిస్తే ఈ గ్రామవాసులకు చుట్టూ పక్కల ఉన్న గ్రామాల ప్రజలకు కూడా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గ్రామస్తులు ఆవేదన వక్తం చేశారు.అనంతరం జిల్లా అధికారి ఈ విషయం గురించి కలెక్టర్ కి వివరిస్తానని ఇచ్చామని తెలిపారు. ప్యాక్టరీ యజమాని మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు కృషి చేస్తానంటు వారు హామీ ఇచ్చారు. కానీ గ్రామస్తులు ఒప్పుకోక పోవడంతో కలెక్టర్ కి నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రూరల్ సి ఐ చేరాలు, ఎస్సై నరేందర్ రెడ్డి, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు అస్వస్థత



మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 07:జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అస్వస్తతకు గురయ్యారు. గురువారం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం గుండెకు స్టంట్ వేసినట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఆరోగ్య పరిస్థితి మెరుగనే ఉందని రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని నాయకులు కార్యకర్తలు ఎవరు కూడా కలవడానికి హైదరాబాద్ రావద్దని రెండు మూడు రోజుల్లో ప్రజలందరినీ డాక్టర్ సంజయ్ కలుస్తారని తెలిపారు

## విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 07:డిసెంబర్ 07(రెండవ శనివారం) ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ , లైన్లో కొమ్మలు కొట్టడం దృష్యా మెట్పల్లి టౌన్ 2 సెక్షన్ పరిధిలోని క్లబ్ ఏరియా , దోబీఘాట్ ,సుల్తాన్ పుర,రాంనగర్ , ఆదర్శనగర్,సంఘం హాస్పిటల్ ,అయ్యప్ప, బ్రూక్షీన్ స్కూల్, డిడి నగర్,రబ్బానిపురా, కుంట్ల , వాటర్ ట్యాంక్ డీసీఎంస్ కొత్త బస్టాండ్ కేడిసిసి బ్యాంక్ బాలకృష్ణ నగర్,దుబ్బ వాడ, మార్కెట్ ఏరియా ,రామాలయం, రేగుంట, వెంకట్రావుపేట,రత్నబాగు మొదలగు ఏరియాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వినియోగదారులు సహకరించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ టౌన్ 2 ఏ ఈ రవి తెలిపారు



## వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన సర్పంచ్ తోలెం కళ్యాణి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 08(వార్త మిర్రర్): తుఫాన్ ప్రభావంతో మండలంలో దెబ్బతిన్న వరి మిరప, పత్తి పంటలను పినపాక మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు. శుక్రవారం పొట్లపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ తోలెం కళ్యాణి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను రైతుల ఇబ్బందులను వ్యవసాయ అధికారులకు చూపించి వివరించారు. గత ప్రభుత్వం రైతులకు పంట బీమా చేయించామని చెప్పిందని, ఆయా పంట బీమా అర్హత ఉన్న రైతులకు అధికారులు సంబంధిత భీమా కంపెనీ నుంచి పరిహారం ఇప్పించాలని మిగతా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతుల వివరాలు సేకరించి పరిహార నిమిత్తం ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్ స్థానిక రైతులు కృష్ణ, శేరు వెంకన్న, పాల్గొన్నారు.

## పల్లె వెలుగు,బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం



దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్ తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనునట్లు దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు.బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన అన్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.స్థానికత గుర్తింపు కార్డు చూపించి ప్రయాణిం చవచ్చు డిపో మేనేజర్ తెలిపారు.రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించిన మార్గ దర్శకాలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళలకు రక్షణ ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

### కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం



చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 8 చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధి జయంతి సందర్భంగా చింతపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం ఉదయం 10 గంటలకు సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం, సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేయడం జరుగుతుంది. కావున నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం విజ్ఞప్తి చేశారు.

## స్వప్రయత్నం అదృష్టం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8ఒక వ్యక్తి స్వప్రయత్న ఫలంగా దేన్ని సాధిస్తాడో ఆ వ్యక్తినే అదృష్టవంతుడు అంటారు. విజయం, గౌరవం, కీర్తిప్రతిష్టలు.. ఇవన్నీ వ్యక్తి స్వప్రయత మీదే ఆధారపడి ఉంటాయి. సుప్రసిద్ధ తాత్విక గ్రంథమైన యోగవాసిష్ఠంలో వసిష్ఠుడు శ్రీరాముడితో “రఘునాథా! ఈ ప్రపంచంలో అభీష్ట సిద్ధికి పురుష ప్రయత్నమే కారణం’ అని ఉపదేశించాడు. పురుష ప్రయత్నం ఎంత గొప్పదో లోకానికి చాటి చెప్పడానికే ఆ పరమాత్మ రామావతారం దాల్చి సామాన్య మానవుడిలా జీవించాడు. లక్ష్యసాధనలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని పురుష ప్రయత్నంతోనే అధిగమించవచ్చునని నిరూపించాడు. అందరి హృదయాల్లో ఆదర్శ రాముడిగా నిలిచిపోయాడు. అందుకే స్వప్రయత్నం ద్వారా సాధ్యం కానిది ఈ ప్రపంచంలో ఏదీ లేదని చెబుతారు పెద్దలు. ఆశించిన లక్ష్యాన్ని అందుకునేందుకు ప్రయత్నిస్తే ఎవరైనా తప్పక దాన్ని సాధిస్తారు. అయితే, ఆ పనిని వారు దృఢచిత్తంతో కొనసాగించాలి. ఏ మనిషైనా ఎలాంటి ప్రయత్నం చేయకుండా తాను దురదృష్టవంతుడినని, తన ప్రయత్నం ఏనామా ఫలించదని, కాలం అనుకూలించదని భావించడం అతడి అజ్ఞానం, సోమరితనమేనని చెప్పక తప్పదు. నిరంతర పరిశ్రమ, ఉత్సాహం, పట్టుదల లేకుండా ఈ ప్రపంచంలో ఉన్నత శిఖరాలు అందుకున్నవారు ఎవరూ లేరు. విధిరాత, అదృష్టం అంటూ సోమరిగా కాలక్షేపం చేసేవారు కోరుకున్న లక్ష్యాలను ఎంతమాత్రం సాధించలేరు. అలాంటి మనస్తత్వం మనిషిని పిరికివాడిగా, సోమరిగా మారుస్తుంది. ‘ప్రయత్నాలను నేనెప్పుడూ విరమించను. చనిపోయేలోపు నాకు అదృష్టం తప్పకుండా తగులుతుంది’ థామస్ ఎడిసన్ తన మిత్రుడికి రాసిన ఉత్తరంలోని వాక్యాలివి. అప్పుడాయనకు ఇరవై రెండు సంవత్సరాలు. తరువాత ఆయన కరెంటు నుంచి ఫోనోగ్రాఫ్ దాకా వేయికి పై కొత్త వస్తువులను కనిపెట్టి గొప్ప శాస్త్రవేత్తగా చరిత్ర సృష్టించాడు.వైద్యవంతులు, జ్ఞానులు, అదృష్టం కోసం వేచి ఉండరు. ప్రయత్నశీలత, పరిశ్రమనే నమ్ముకుని విజేతలవుతారు. ఒక్కొక్కసారి ఆశించినవి వెంటనే లభించవు. అయినా నిరాశపడకుండా, పట్టు విడవకుండా మనిషి ముందుకు సాగాలి.. స్వప్రయత్నంతో అర్హతను పెంచుకుంటూ సాగితే అనుకున్నవన్నీ చేరువవుతాయి.మనిషి నిరంతరం ప్రయత్నశీలుడు కావడానికి క్రిమికీటకాదుల నుంచి, జంతువుల నుంచి నేర్చుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. పక్షి గూడు కట్టుకునే విధానం, చీమలు పుట్టలు పెట్టే విధానం, వాటిలోని నిర్మాణ శైలి, ఆ నైపుణ్యం..... అత్యంత అద్భుతం. ఆ మూగజీవులకు ఓటమి అంటే తెలియదు. అవి ఏనాడూ నిరాశపడవు. అదృష్టం గురించి అవి ఆలోచించవు. ప్రయత్నంలో చివరివరకు పోరాడటమే వాటికి తెలుసు. అసలైన ప్రయత్నమంటే అదే. అదే వాటికి ఆనందాన్నిస్తుంది. జీవించే స్ఫూర్తినిస్తుంది.ప్రయత్నశీలుడు అవాంతరాలు పట్టించుకోకూడదు. నిస్పృహతో కుంగిపోయి అర్ధాంతరంగా ప్రయత్నం విరమించకూడదు. విశ్వామిత్రుడు బ్రహ్మర్షి కావాలని సంకల్పంతో ఎన్నో ఏళ్లు తపస్సు చేసి ఆ పదవిని అందుకున్నాడు. భగీరథుడు గంగను భువికి ఎ రప్పించుకునేందుకు తీవ్ర తపస్సు చేసి అ పరమేశ్వరుణ్ని మెప్పించి ఒప్పించాడు. కృషిని నమ్ముకున్న మహాపురుషులే మనకు ఆదర్శం. కావాలి. వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి. అప్పుడే ప్రతి ఒక్కరూ కోరుకున్న గమ్యాన్ని చేరుకుంటారు



## నిర్ణయాత్మక సమావేశాలు మరిచిన గెలిచిన సంఘాలు పైరవీలకే పరిమితమైన సంఘాలను ఓడించండి

### ఎస్సీఈయు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్

మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:–గత సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏరియా నుండి గెలిచిన టిబిజికెఎస్, ఏఐటీయూసి రెండు సంఘాలు కనీసం నిర్ణయాత్మక(స్ట్రక్చర్)సమావేశాలు నిర్వహణ కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేకుండా కేవలం పైరవీలపై దృష్టిపెట్టిన టిబిజికెఎస్, ఏఐటీయూసి సంఘాలను జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఓడించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఏరియాలోని కాసిపేట 2 గనిపై గని ఫిట్ కార్యదర్శి బుద్దే సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిబిజికెఎస్, ఏఐటీయూసి లను ఓడించి,పలు కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం దృష్టికి సమస్యలను తీసుకువెళ్తూ, పోరాడుతున్న సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి, గెలిపించాల్సిందిగా కోరారు.స్ట్రక్చర్ సమావేశాలు అనేవి లేకుండా కేవలం క్వార్టర్ల, డిప్యూటేషన్ పైరవీలతో ఆరు సంవత్సరాల కాలం గడిపిన ఈ రెండు సంఘాల తీరును కార్మికులు గమనించాలని సూచించారు. చివరకు గని స్థాయిలో జరిగే మైన్, సేఫ్టీ కమిటీలో మాట్లాడి, కార్మికుల సమయానికి ఇవ్వాల్సిన టూల్స్, బూట్లు, గరం కోట్లు లాంటివి యాజమాన్యంచే ఇప్పించనప్పుడు ఏరియాలో గెలిచి ఉండి ఏం లాభమని ప్రశ్నించారు.ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుబంధం ఉన్న కార్మిక సంఘాలతో కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని, కేవలం మెడికల్ పైరవీలు మరిన్ని పెరుగుతాయే తప్ప, తగ్గవని, ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడంతో టిబిజికెఎస్ యూనియన్ ఓటమి ఖాయమని తెలిపారు.కార్మికుల సమస్యలపై వినతి పత్రాలు,నల్ల బ్యాడ్జీలు, నిరసనలతో సిఐటియు ముందు కదులుతూనే మిగిలిన సంఘాల్లో సైతం కదలిక వచ్చిందని గుర్తు చేశారు. కార్మికుల సొంతింటి కల,క్వార్టర్ ఉంటే ఐటి ఎక్కువ పడుతుందని సిఐటియు కార్మికుల్లో చైతన్యం చేయడంతో నేడు అన్ని కార్మిక సంఘాలు అదే రాగాలు ఎత్తుకున్నాయని,ఇట్టి విషయాన్ని గమనించి, నిజాయితీగా అన్ని సంఘాలను కదిలిస్తూ, కలుపుకొని పనిచేసే సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి,ఈసారి కార్మికులు గెలిపించి, కార్మికుల పలు పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం గనికి చెందిన సురేష్, శ్రీకాంత్, రమేష్, అర్జున్, జివి రాజేశ్వర్, రాజశేఖర్ లు యూనియన్ లో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, నాయకులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, నాగవెల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల అభీష్టం మేరకే పాలన రాష్ట్రంలో అంతమైన నియంత పాలన కొలువైన ప్రజల రాజ్యం

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:–రాష్ట్రంలో కేసిఆర్ నియంత, అవినీతి పాలన అంతం అయ్యి ప్రజల అభీష్టం మేరకు పాలన కొనసాగించే ప్రజల రాజ్యం రాష్ట్రంలో కొలువుదీరిందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం శుక్రవారం ఆయన మొదటిసారి మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో పర్యటించారు. ముందుగా మందమర్రికి చేరుకున్న ఆయన పట్టణంలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి, ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, పట్టణ అదనపు ఎస్ఐ హరి శేఖర్ ఇతర పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి,పూల మొక్కను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐఎన్టీయూసీ కార్యాలయంలో చేరుకున్నా ఆయనను ఐఎన్టీయూసి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, కాంగ్రెస్ నేత నల్లాల ఓదెలు నివాసం వద్ద నిర్వహించిన సమావేశానికి ఆయన నల్లాల ఓదెలు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ నేతలు, పలు సంఘాల నాయకులు,ఆయనను, నల్లాల ఓదెలు ను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మందమర్రి పట్టణం నుండి రామకృష్ణాపూర్ పట్టణం వరకు మెగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ,సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన ఆయా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులు ఆయనను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ముగిసిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, తన విజయానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మద్దతు తెలిపి, గెలుపునకు ఎంతగానో కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటి సంతకం 6 గ్యారంటీలపై చేయడం జరిగిందని, అదేవిధంగా దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు మొదటగా దివ్యాంగురాలకు ఉద్యోగం కల్పిస్తూ సంతకం చేశారని అన్నారు.గత ప్రభుత్వ హాయంలో ప్రగతి భవన్ కు వేసిన ఫెన్సింగ్ తొలగించి, ఇది ప్రజా ప్రభుత్వమని పిలుపునిచ్చారని తెలిపారు. సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగాలు స్థానికేతరులకు ఇస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, సింగరేణి నిబంధనలకు లోబడి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, మరల జిఓ జారీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. సింగరేణి సంస్థను గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థిక దోపిడీ చేసి, సంస్థను బలహీనం చేశారని ఆరోపించారు.అదేవిధంగా సింగరేణి కి రావాల్సిన బకాయిలను సైతం తిరిగి చెల్లించేలాగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి బకాయిలు చెల్లించేలా చేస్తానన్నారు.సింగరేణి సిఎస్ఆర్,డిఎంఎఫ్టి నిధులను సైతం స్థానికంగా వినియోగించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంతోషకరమైన వాతావరణంలో విధులు నిర్వహించుకోవాలి

మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:–సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా, సంతోషకరమైన వాతావరణంలో విధులు నిర్వహించుకుంటూ, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఏరియా ఇంచార్జ్ జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్ లు సూచించారు. ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ–2023 అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పని ప్రదేశాలలోమహిళలు లైంగిక వేధింపులకు గురైనట్లయితే సంబంధిత ఇంటర్నల్ కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఇంటర్నల్ కమిటీ సభ్యులు మహిళా ఉద్యోగులకు సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ యట్ వర్క్ ప్లేస్ యాక్ట్–2013 పైన మహిళ ఉద్యోగిని లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డివైపిఎం మైత్రేయ బంధు,ఇంటర్నల్ కమిటీ సభ్యులు డివైసిఎంఓ డాక్టర్ ఉష,ఏరియా ఎస్టేట్ అధికారి కుమారస్వామి, సింగరేణి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని అనుపమ, కార్యాలయ సూపరింటెండెంట్ అనంతలక్ష్మి, జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగినిలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వివేక్ ను సన్మానించిన పట్టణ కాంగ్రెస్ నేతలు

మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:–చెన్నూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మొట్టమొదటిసారి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వివేక్ వెంకటస్వామి కుటుంబం పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, నిరంతరం పోరాటం చేసే గొప్ప నాయకులని, విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పట్టణంలో ఇంటింటికి నీరు అందించిన గొప్ప నాయకుడు వివేక్ వెంకటస్వామి అని కొనియాడారు.అదేవిధంగా ఎమ్మెల్యే గా వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ ఆరు డిక్లరేషన్లు ఇంటింటికి చేరే విధంగా కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల్లో వివేక్ వెంకటస్వామి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు జమీల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పూల్లూరి లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, బత్తుల రమేష్, సట్ల రవీందర్, గోగుల రాజయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎండి సుకూర్, బూడిద శంకర్, కనకం రాజు, బోయినపల్లి రమేష్, దుర్గం ప్రభాకర్, కడారి వీరస్వామి, ఐలవేణి అంజయ్య, మహిళా నాయకురాలు అనూష, నూగురి రాధ,స్వరూప, స్రవంతి, పోచంపల్లి లక్ష్మీ, కల,పద్మ,నాయకులు నరసింహ, బుర్ర ఆంజనేయులు గౌడ్, రావుల శ్రీనివాస్,సోత్కు రాజయ్య, ఆలం శంకర్, రాజకుమార్, ఆకుదారి శ్రీనివాస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ను జిల్లా చెయ్యాలని ఆర్డీవో కు వినతి పత్రం అందజేశిన బీజేపినాయకులు

దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్ :దేవరకొండ ను జిల్లాగా ఏర్పాటు, దేవరకొండ నియోజకవర్గంలోని చిత్రియాలా, పద్మట్ పల్లి మరియు గోడుకొండ్ల( మాల్ ) గ్రామ పంచాయతీలను మండలాలు గా ఏర్పాటు చేయాలనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గం అయినటువంటి దేవరకొండ పైన గత నాయకుల చిన్నచూపు వల్లే అభివృద్ధికి నోచుకోలేదని జిల్లా గా ఏర్పాటు చేయడం వల్ల విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, నక్క వెంకటేశ్వర్లు, వనం పుష్పలత, వనం జగదీష్, సోనాగంటి రవి ప్రసాద్, నేతల్ల వెంకటేష్, వస్కుల సుధాకర్, ఆదిత్య, గుర్రం మహేష్, గుర్రం చంద్రశేఖర్, ఆంజనేయులు, పొలాగోని గణేష్, నాగిళ్ళ అంజి, రాము నాయక్, మల్లేష్ నాయక్, మరియు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 8కడ్తాల్ మండల కేంద్రము గాంధీ నగర్ కాలనీలో నివాసముంటున్న మహమ్మద్ షరీఫ్ మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి పూలు వేసి ఘన నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి 3000/- రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మంగలపల్లి నర్సింహ, గుదే రాములు, మొన్సాబ్, వహబ్,తిరుమలేశ్ గౌడ్,వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు మాధవులు, వీర రాఘవులు, పాష, షరీఫ్, ఇర్షద్, హమీద్, రఫిక్,కడ్తల్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సిద్దిగారి దాసు, క్యామా మహేశ్, యాదయ్యా, జంగయ్య, సత్యం, విజయ్, రమేష్, అంజి, తల్వార్ రాజు మరియు పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు, యువతులకు ,ట్రాన్స్ జెండర్ లకు రేపటి నుండి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

మిర్యాలగూడ, డిసెంబర్ 8:- ( వార్త మిర్రర్) ఋఋఋ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఆర్టీసీ బస్సు నందు ఉచిత ప్రయాణం సౌకర్యము అనే గ్యారెంటీని ఈ నెల 9 మధ్యాహ్నం 2గంటల నుండి ప్రారంభిస్తున్నామని స్థానిక డిపో మేనేజర్ బొద్దు పాల్ ఒక ప్రకటనలోతెలిపారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సు నందు మన రాష్ట్ర సరిహద్దుల వరకు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. బస్సు కండక్టర్ కు ఆధార్ కార్డు కానీ, గుర్తింపు కార్డు కానీ చూయించి చిన్న పాపల నుండి వృద్ధుల వరకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం ఆర్టీసీ ద్వారా ప్రభుత్వం కల్పించిందన్నారు. బస్సులో ప్రయాణించేటప్పుడు ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ పాటించి బస్సులో ప్రయాణిస్తూ కండక్టర్, డ్రైవర్ లకు సహకరిస్తూ గమ్యస్థానాలకు క్షేమంగా, సౌకర్యవంతంగా ప్రయాణించగలరన్నారు. అంతర్రాష్ట్ర మహిళా ప్రయాణికులు మిర్యాలగూడ నుండి దాచేపల్లి వెళ్లేవారు రాష్ట్ర సరిహద్దు వాడపల్లి వరకు ఉచితంగా ప్రయాణించి, అక్కడి నుండి దాచేపల్లికి టికెట్ తీసుకొనవలెను. మహిళలకు ఈ నెల 9న మిర్యాలగూడ డిపో ఆవరణలోఎండి సజ్జనార్ ఆదేశానుసారం డిపో మేనేజర్ పాల్ సిబ్బంది సమక్షంలో బస్సును ప్రారంభించుటకు నిశ్చయించినారు. సదవకాశాన్ని మహిళా మణులు చక్కగా వినియోగించుకుంటూ ప్రయాణ సౌకర్యం, సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ను సత్కరించిన పడమటి తండా నాయకులు

డిండి డిసెంబర్ 08 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం పడమటి తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేనావత్ బాలు నాయక్ ను హైదరాబాదులో వారి స్వగృహంలో కలిశారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు వారిని కుటుంబ సమేతంగా శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలు నాయక్ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలిపించిన దేవరకొండ ప్రజలకు మండపాడి ఉంటానని దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడపడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నాట్యం మయూరికి సుధా చంద్రన్ శుభాకాంక్షలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8రాయికల్ పట్టణానికి చెందిన దివ్యంగురాలు బొమ్మకంటి నాగరాజు గౌతమి ల కూతురు అంజన శ్రీ ఒక కాలు లేకున్నా కృత్రిమ అవయవం తో సాధారణ నృత్య కళాకారునిల అత్యంత కష్టాతరమైన భరత కూచిపూడి నాట్యలు చేస్తూ అనేక ప్రదర్శనలు ఇచ్చి జూనియర్ సుధా చంద్రన్ గా పేరు తెచ్చుకుంది.ఆమె పుట్టినరోజు సందర్భంగా సుధా చంద్రన్ చారవాణి ద్వార వీడియో కాల్ చేసి అంజన శ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఆశీర్వచనాలు అందజేశారు.



## హెూంమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఏవి రెడ్డి, జాలే నరసింహారెడ్డి

దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వారిని నల్లగొండ జిల్లా ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవి రెడ్డి, చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి లు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. వారితోపాటు మైలు వెంకట్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆమటి శివ తదితరులు వారితో పాటు ఉన్నారు..

## గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం



మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:-పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభించిందని మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఊరు మందమర్రి గ్రామంలోని హనుమాన్ టెంపుల్, అంబేద్కర్ విగ్రహం సమీపంలో యువకుడి మృతదేహం కలదని స్థానికుల సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది అక్కడి చేరుకొని దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. యువకుడి వయసు 25 నుండి 30 సంవత్సరాలు మధ్య ఉంటుందని, ఆకలితో యువకుడు మరణించినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. యువకుని సంబంధికులు ఎవరైనా ఉంటే వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్లో సంప్రదించాల్సిందిగా సూచించారు.



## వికలాంగుల సమస్యలు పరిష్కరించండి

మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:-జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పిఎస్)జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ,మెదపట్ల సతీష్ లు కోరారు. శనివారం మంచిర్యాల పట్టణంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి,ఆయన దృష్టికి జిల్లాలోని వికలాంగుల సమస్యలు తీసుకువెళ్లారు.ఈసందర్భంగా ముందుగా చెన్నూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన వివేక్ వెంకట స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, వికలాంగులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చార. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బివి అప్పారావు, బండోజు నరేష్, ఇందూరి రమేష్, ఎండి ఖలీల్, బుచ్చిరాజం, నరసయ్య, మహిళా నాయకురాలు శ్రీదేవి, రమణి తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే వివేక్ ను సన్మానించిన మూడో వార్డ్ కాంగ్రెస్ నేతలు

మందమర్రి, డిసెంబర్ 08,వార్త మిర్రర్:-చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటిసారి పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని పట్టణంలోని మూడో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు నివాసంలో నిర్వహించిన సమావేశంలో మూడో వార్డ్ ఎస్సీ టెంపుల్ ఏరియా కు చెందిన కాంగ్రెస్ నేతలు వివేక్ వెంకటస్వామిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు నేతృత్వంలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, స్థానిక యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జి రాజు, వై రాజ్ కుమార్, డి సిద్దు, పి తేజ, ఎం రామారావు,మహిళ నాయకురాలు జి లావణ్య, ఈ లక్ష్మి, బి రాణి, ఎం దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 08 చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఉబ్బు నరసింహ గారి కుమారుల పుట్టినరోజు వేడుకలు వనస్థలిపురం పిస్తా హెూటల్లో జరిగింది. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని బోయ దేవేందర్ చిన్నారులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. తంతరం బోయ దేవేందర్ మాట్లాడుతూ వీరు భవిష్యత్తులో తండ్రి డాక్టర్ అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్తులో వీళ్లు కూడా డాక్టర్లు కావాలని పిల్లల్ని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల కన్వీనర్ ఆరుట్ల లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదరి నరసింహ, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ సభ్యుడు ఉదరి నరేష్, తదితరులు పాల్గొన్నారు...






కొల్లాపూర్ డిసెంబర్ 08 వార్త మిర్రర్ : మంత్రి జూపల్లి ని ఈ రోజు కలిసి అభినందనలు తెలిపిన కొల్లాపూర్ మండల కాంగ్రెస్ నేతలు జయరాములు, గోవర్ధన్ తదితరులు

## నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపిన వికలాంగుల సంఘం



మిర్యాలగూడ, డిసెంబర్ 8:-(వార్తమిర్రర్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మలి సంతకంతో దివ్యాంగురాలు అయిన రజనికి ఉద్యోగము ఇచ్చిన గొప్ప మనసుకి దివ్యాంగులందరు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాడవాడ సంబరాలు నిర్వహించుకుంటున్నారు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడానికి సన్నద్ధమవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వికలాంగుల ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర భాద్యులందరూ కోరుకునేది వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా వికలాంగుణ్ణి నియమించాలని, వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ 5 శాతం వచ్చే స్థానిక సంస్థల్లో కల్పించాలని, వికలాంగుల చట్టం 2016 ని తప్పనిసరిగా అమలు చేయాలని ప్రజాదర్బార్ వికలాంగులకు ప్రత్యేక ప్రవేశం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు కోల సైదులు, ముదిరాజు ప్రధాన కార్యదర్శి ఐ.రోషన్, అడప నారాయణ, శ్రవణ్ కుమార్, గుప్త, సింగు రాంబాబు రాష్ట్ర బాధ్యులందరూ కోరారు.



# ఈవీలకు గిరాకీ

## గత నెలలో 1.52 లక్షల యూనిట్ల అమ్మకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: విద్యుత్‌తో నడిచే వాహనాలు కూడా టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. ఇంధన ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో కొనుగోలుదారులు ప్రత్యామ్నాయమైన ఈవీల వైపు మళ్లుతున్నారు. ఫలితంగా గత నెలలో దేశవ్యాప్తంగా 1,52,626 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. ఏడాది క్రితం అమ్ముడైన 1,21,596 యూనిట్ల కంటే ఇది 25.5 శాతం అధికమని ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ సంఘం(ఫాడా) తాజాగా వెల్లడించింది. వీటిలో ద్విచక్ర వాహన అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 18.82 శాతం పెరిగి 91,243 యూనిట్లకు చేరడం విశేషం. క్రితం ఏడాది ఇది 76,791గా ఉన్నది. అలాగే ఈ-త్రిచక్ర వాహనాలు కూడా 32.27 శాతం ఎగబాకి 40,619 నుంచి 53,766కి చేరుకున్నట్టు ఫాడా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అలాగే ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన రిటైల్ సేల్స్ 77 శాతం అధికమై 3,983 యూనిట్ల నుంచి 7,064లకు చేరాయి. 533 యూనిట్ల ఈ-బస్సులు అమ్ముడైనట్టు పేర్కొంది.

### హెచ్‌డీఎఫ్‌సీతో టాటా జట్టు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తో టాటా మోటర్స్ జట్టుకట్టింది. కమర్షియల్ వాహనాలను కొనుగోలు చేసేవారికి ఆర్థిక సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేయనున్నది. కస్టమర్లకు వినూత్న డిజిటల్ పరిష్కారాల ద్వారా నూతన అనుభవాన్ని కల్పించడానికి వీలు పడనున్నదని టాటా మోటర్స్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్ కౌల్ తెలిపారు.





ఒకప్పుడు కాలర్ అనేది అమెరికన్ డాలర్ కంటే విలువైంది. దానిపై సర్వహక్కులూ మగవాడికే ఉండేవి. కాలర్ ఎగరేస్తూ జెండా ఎగరేసినంత గొప్పగా ఫీల్ అయ్యేవాడు. ఇప్పుడు మహిళల ఫ్యాషన్‌లోనూ కాలర్ ఓ భాగమై కూర్చుంది. డ్రెస్ డిజైనర్లు మెలితిరిగిన కాలర్లతో మ్యాజిక్ చేస్తున్నారు. జువెలరీలోనూ భాగం చేస్తున్నారు. ఊలుతోనో, పూసలతోనో హ్యాండ్‌మేడ్ కాలర్ నెక్లెస్ తయారు చేస్తున్నారు. రంగుల హంగులో అవి నవరత్న హారాలతో పోటీపడతాయి. ధర చౌక. ప్రతి సందర్భానికి ఓ హారం కొనుక్కోవచ్చు. మహా తేలిక. ఎంతసేపు ధరించినా చికాకుగా ఉండదు. జపనీస్ పూసలతోనూ అందుబాటులోకి వస్తున్నాయి. కొంత యాంటిక్ లుక్ కూడా తోడవుతున్నది.

# కాలర్ ఎగరేద్దాం



# అసలు తేయాకు ఎలా పుట్టింది?

తేనీరులో రకరకాల వెరైటీలు ఉన్నట్టే.. తేయాకు పుట్టుక వెనుక కూడా టీ పరిమళమంత గొప్ప కథలు పుట్టెడు ఉన్నాయి. బుద్ధుడి కనురెప్పల వెంట్రుకల నుంచి టీ మొక్క ఆవిర్భవించిందని కొందరి వాదన. వీటికి భిన్నంగా మరో కథ చైనా జానపదుల్లో వినిపిస్తుంది. 'దయ' దేవత కరుణతో తేయాకు మొక్కలు పుట్టాయని వాళ్లు బలంగా చెబుతారు. ఈ కథ చైనాలో బోధిసత్వుడి మూలాలను తెలియజేస్తుంది. ఈ గాథకు ఆయన్ను ప్రత్యక్షసాక్షిగా విశ్వసిస్తారు. చైనాలో ఒకానొక ప్రాంతంలో బోధిసత్వుడి కంచు విగ్రహం ప్రతిష్ఠించి ఉన్న పురాతన ఆలయం ఉండేదట. ఓ నిరుపేద రైతు రోజూ వచ్చి ఆ గుడిని శుభ్రం చేస్తుండేవాడు. అయితే ఒకరోజు ఆకస్మికంగా బోధిసత్వుడి విగ్రహం కదిలిందట. దాన్ని చూడగానే రైతు మోకరిల్లి కండ్లు మూసుకోగా.. దయా దేవి లోగొంతుకతో 'ఈ గుడి వెలుపల నీ భవిష్యత్తుకు తాళం చెవి ఉంది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకో' అని చెప్పిందట. దిగ్భ్రాంతి నుంచి తేరుకున్న రైతు గుడి బయట వెతకగా ఓ ఎండిపోయిన పొద కనిపించిందట. దానికి పాదుతీసి, రోజూ నీళ్లు పోస్తూ జాగ్రత్తగా సంరక్షించాడు ఆ రైతు. కొన్నాళ్లకు ఆ పొద చివుళ్లు వేసింది. పచ్చగా కళకళలాడింది. ఆ ఆకులు సేకరించి పానీయంగా తాగితే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చిందట. ఆ చెట్టు నుంచే చైనాలో తేయాకు మొక్కలు అంతటా విస్తరించాయని కొందరి నమ్మకం. అలా బోధిసత్వుడి ఆలయ ఆవరణలో తేయాకు ఉనికిలోకి వచ్చింది. ఆ దయ గల దేవత సెలవిచ్చినట్టు కొన్ని పరిస్థితుల్లో ఏమీ పాలుపోకుండా బుర్ర బద్దలవుతున్న వేళ.. చిక్కటి టీ తాగితే చాలు! తేనీటి తాళం చెవి ఆలోచనల గవాక్షం తెరిచి.. మస్తిష్కాన్ని తట్టిలేపుతుంది.

# త్రీడీ రింగ్స్







కళ్ల ముందు త్రీడీ ప్రపంచం కనిపించడం, వర్చువల్‌గా త్రీడీ లోకాన్ని చూడటం, వస్తువుల్ని త్రీడీ ప్రింటింగ్‌లో సృష్టించడమే కాదు%ొా% ఇప్పుడు ఉంగరాలూ త్రీడీ తరహాలో రూపుదిద్దుకుంటున్నాయి. అంగుళీకాల్లో అమరే ఏనుగులూ, చిలుకలూ, నెమళ్లను ఏకంగా త్రీడీ బొమ్మలా పైకి వచ్చేలా తీర్చిదిద్దుతున్నారు డిజైనర్లు.'త్రీడీ ఫింగర్ రింగ్స్' ఇప్పుడు ఉంగరానికి కొత్త సింగారం! రోజు వారీ ఆభరణాల్లో అగ్రస్థానం అంగుళీకానిదే. పెద్దగా నగలని ఇష్టపడని వాళ్లు కూడా ఉంగరాన్ని గారం చేస్తారు. నాజూగ్గానైనా సరే ఆ నగను అభిమానంగా ధరిస్తారు. ఇక, ఇప్పుడు స్టేట్‌మెంట్ రింగ్‌ల కాలం నడుస్తున్నది. ప్రత్యేకసందర్భాల కోసం, విభిన్నమైన దుస్తుల మీదకి ధరించే ఉంగరాలు పెద్ద సైజులో, రంగులూ, రాళ్లతో చూడగానే ఆకట్టుకునేలా కనిపిస్తాయి. పట్టు చీరల మీదికైనా, వన్‌పీస్‌ల పైకైనా స్టేట్‌మెంట్ రింగ్ డిఫరెంట్ లుక్ ఇస్తుంది. అందుకే ఇవి అన్ని వయసుల వాళ్లనూ కట్టిపడేస్తున్నాయి. వాటిలో విభిన్నంగా, ఇప్పుడు త్రీడీ ఫింగర్ రింగ్స్ అబ్బుర పరుస్తున్నాయి.

# మనోజ్ ఉస్తాద్ వెనుక పెద్ద ప్లానింగ్

ఇప్పటికే విపరీతమైన పోటీ నెలకొన్న ఓటిటి రంగంలో తన ఉనికిని చాటుకునేందుకు అడుగులు వేస్తున్న ఈటీవీ విన్ ఇటీవలే మంచు మనోజ్ తో ఉస్తాద్ అనే సెలబ్రిటీ గేమ్ షోని లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెట్టి దీని విశేషాలను ఇటీవలే పంచుకున్న ఈ హీరో సినిమాల కన్నా ముందు ఈ షో తనకు కంబ్యాక్ గా ఉపయోగపడుతుందని బలంగా నమ్ముతున్నాడు. దానికి తగ్గట్టే ఫస్ట్ సిరీస్ అతిథులుగా న్యాచురల్ స్టార్ నాని, మాస్ మహారాజా రవితేజ, అడవి శేష్ లాంటి క్రేజీ సెలబ్రిటీలను తీసుకొచ్చాడు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ దీనికి మంచి బడ్జెట్ కేటాయిస్తోంది. ఆడియన్స్ కి దగ్గరవ్వడానికి మనోజ్ కిది మంచి ఛాన్స్. గతంలో అక్కయ్య మంచు లక్ష్మిప్రసన్న ఇలాంటి కార్యక్రమమే చేసి సక్సెస్ అయ్యింది. మేము సైతం లాంటి ఛారిటీ షోని విజయవంతంగా నడిపించింది. ఇప్పుడు మనోజ్ సీన్ లోకి వచ్చాడు. అయితే ఇది ఊరికే ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకుని పంపించే ఇంటర్వ్యూ కాదు. గేమ్స్ ఆడిస్తారు. గెలిచిన సొమ్ములతో అవసరంలో ఉన్న అభిమానులకు సహాయం చేసేందుకు ఉపయోగిస్తారు. ఇలా కొత్త ఫార్మాట్ లో డిఫరెంట్ గా ప్లాన్ చేసుకున్నారు. మనోజ్ ఈ ప్రోగ్రాం ఒప్పుకోవడం వెనుక తెలివైన ప్లానింగ్ కనిపిస్తోంది. మనోజ్ త్వరలో రెండు సినిమాలతో రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. వాటిలో మొదటిది వాట్ ది ఫిష్. గ్యాప్ వచ్చేయడంతో వీటికి ఓపెనింగ్స్ తెచ్చుకోవడం అంత ఈజీ కాదు. గ్రౌండ్ లెవల్ లో మనోజ్ మీద సాఫ్ట్ కార్నర్ ఉంది కానీ అది కలెక్షన్లుగా మారాలంటే ముందు తను జనాలకు బాగా దగ్గరవ్వాలి. ఇదే ఈటీవీ విన్ తో పీపుల్స్ మీడియా వెన్నెల కిషోర్ తో ఓ టాక్ షో చేయించింది.





## అది చూసి నేను ఏడ్చేసా..

అల్లు అర్జున్ హీరోగా.. పూరి జగన్నాథ్ డైరెక్షన్లో తెరకెక్కిన దేశముదురు సినిమాతో టాలీవుడ్‌కి హీరోయిన్గా ఎంటర్ ఇచ్చింది హన్సిక మోత్వాని. మొదటి సినిమాతోనే తన అందం అభినయంతో మంచి మార్కులు కొట్టేసిన ఈ ముద్దుగుమ్మ కొట్లాదిమంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత హన్సిక ఊహించినట్టుగానే మంచి ఆఫర్లు క్యూ కట్టాయి. అయితే ఆమె ఆ సినిమాలతో తన క్రేజీ నిలబెట్టుకోలేకపోయింది. దీంతో చిన్నా చిత్కా హీరోల సరసన కూడా సినిమాల్లో నటించింది. ఇక తర్వాత మెల్లమెల్లగా ఇండస్ట్రీకి దూరమైనా ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల రీ ఎంట్రీ ఇచ్చి పలు వెబ్ సిరీస్‌లలో నటించడానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఇండస్ట్రీలో కొనసాగుతుంది. అయితే గత కొంతకాలంగా హన్సికపై పలు న్యూస్లు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. సాధారణంగా సెలబ్రిటీస్ పై ఇలాంటి పుకార్లు ఎప్పుడు వస్తూనే ఉంటాయి కొంతమంది పాజిటివ్ వార్తలను రాస్తే.. మరి కొంతమంది నెగటివ్ న్యూస్‌లను వైరల్ చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో స్వయంగా ఆ సినీ సెలబ్రిటీలే స్పందించి క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం హన్సికకి కూడా అలాంటి పరిస్థితి ఏర్పడింది. ఆమె 16 ఏళ్ళ వయసులోనే హార్మోన్ ఇంజక్షన్లు తీసుకుని అప్పట్లో అంత అందంగా కనిపించిందంటూ వార్తలు వచ్చాయి. ఇక ఇప్పటికీ వార్తలు అప్పుడప్పుడు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే ఈ రూమర్ల పై ఇటీవల హన్సిక స్పందించింది. నాపై వచ్చినవన్నీ రూమర్స్ అని.. అలాంటి ఇంజక్షన్‌లేవి నేను తీసుకోలేదు.. ఆ తప్పుడు వార్తలను నమ్మవద్దు అంటే క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తలు వైరల్ అవ్వడంతో మా అమ్మ చాలా బాధపడిందని ఆమెను చూసి నేను ఏడ్చేసాను అంటూ చెప్పుకొచ్చింది హన్సిక. సోషల్ మీడియాలో ఏదైనా చెప్పే స్వతంత్రం ఉంటుంది.. కానీ మరొకరి పర్సనల్ విషయాల గురించి నోటికి వచ్చినట్లు అవాస్తవాలు మాట్లాడే హక్కు ఎవరికీ లేదు అంటూ వివరించింది.

# విశ్వక్ తప్పుకోవడం మంచే చేసింది



అన్నీ అనుకున్నట్టు ప్లాన్ ప్రకారం జరిగి ఉంటే రేపు గ్యాంగ్స్ అఫ్ గోదావరి విడుదల కావాల్సింది. ఆ మధ్య ఓ ఈవెంట్లో విశ్వక్ సేన్ మాట్లాడుతూ డిసెంబర్ లో రిలీజ్ కాకపోతే తాను ప్రమోషన్లలో కనిపించనని హీరో శపథం చేయడం గురించి పెద్ద చర్చే జరిగింది. తర్వాత షూటింగ్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఆలస్యం కావడం, విశ్వక్ గాయపడటం లాంటి కారణాల వల్ల రిలీజ్ ని వచ్చే ఏడాది మార్చ్ 8కి షిఫ్ట్ చేశారు. ఇది ఎంత తెలివైన నిర్ణయమో ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలతో కూడిన వాతావరణం జనాలను థియేటర్లకు వచ్చే మూడ్ లో ఉంచడం లేదు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో. తాజాగా హాయ్ నాన్న ఓపెనింగ్స్ ఇదే స్పష్టం చేస్తోంది. టాక్ ఫ్యామిలీ ఆడియన్స్ పరంగా బాగానే ఉంది. కానీ ఆశించిన స్థాయిలో టికెట్ల అమ్మకాలు జోరుగా లేవు. మెయిన్ సెంటర్స్ మినహాయించి కింద స్థాయిలో డల్లుగానే ఉంది. రేపటి నుంచి ఎక్కువ శాతంలో పికప్ కావాల్సి ఉంటుంది. ఇక నితిన్ ఎక్స్ ట్రాడినరి మ్యాన్ కు సైతం అడ్వాన్స్ బుకింగ్స్ నెమ్మదిగా ఉన్నాయి. ఇదే హీరోల గత చిత్రాలు దసరా, మాచర్ల నియోజకవర్గంలు ఫస్ట్ డే మెరుగ్గా కనిపించాయి. రేపు మార్నింగ్ షో అయ్యాక ఎలాగూ ఫలితం తేలుతుంది కాబట్టి ఈసారి నితిన్ గెలుస్తాడా లేదా అనేది అప్పుడు డిసైడ్ చేయాలి. ఏది ఏమైనా గ్యాంగ్స్ అఫ్ గోదావరి ఇలాంటి ప్రతికూల పరిస్థితుల నుంచి తప్పుకోవడం ఒకరకంగా మంచిదే. పైగా యానిమల్ ఫీవర్ లో ఉన్న యూత్ కొత్తవాటిని అంతగా పట్టించుకోవడం లేదు. దాస్ కా ధమ్కీ ఇచ్చిన ధమ్కీకి విశ్వక్ సేన్ ఆశలన్నీ గ్యాంగ్స్ మీదే ఉన్నాయి. దీని కోసమే ప్రత్యేకంగా హెయిర్ స్టైల్, ఫిజిక్ మార్చుకుని నటించాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038